జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - జిల్లాలోని పరిస్థితులపై ఆరా

విశాలాంధ్ర-విజయనగరం: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండా లని అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ సర్ ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తో ఫోన్లో మాట్లాడి, జిల్లా పరిస్థితులపై ఆరా తీశారు. జిల్లాపై వర్ష ప్రభావం, అధికార యంత్రాంగం ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. నదులు, రిజర్వాయర్లులో నీటి మట్టంపై ఆరా తీశారు. తాటిపూడి రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేయనున్న నేపథ్యంలో నీటి పరివాహ ప్రాంతాల్లో ప్రజలు ఎవరూ కాలువవైపు వెళ్లకుండా చూడాలని కలెక్టర్ కు సూచించారు. అధికారం యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. నీటి పారుదలశాఖ ఈఈ ని కలెక్టరేట్ లోనే ఉంచి, ఎప్పటికప్పుడు పరిస్థితి పర్యవేక్షిస్తూ తగుచర్యలను తీసుకోవాలని మంత్రి సూచించారు.

నేటి గ్రీవెన్స్ రద్దు

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటం, సోమవారం కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉండటంతో, కలెక్టరేట్‌లో నేడు నిర్వహించాల్సిన ప్రజా వినతుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)ను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రకటించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

అల్పపీడనం ప్రభావంతో నీట మునిగిన వరి

పలుచోట్ల రోడ్లపై పారుతున్న వర్షపు నీరు

విశాలాంధ్ర- శృంగవరపు కోట: ఎస్.కోట మండల కేంద్రంలో పోతన పల్లి, కృష్ణాపురం జంక్షన్ ప్రాంతాల లో భారీఎత్తున వరి నీట ముని గింది. పోతనపల్లి వద్ద కృష్ణాపురం నీళ్ల ట్యాంకులు నుండి గోస్తని మిగులు జలాలు పోవు కాలవ పొంగడంతో కల్వర్టులకు పై నుండి నీరు పారుతుంది. ఎస్ కోట నుండి ధర్మవరం వెళ్ళు మార్గమధ్యలో ఈ నీరు ప్రవహించడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతు న్నాయి. విశాఖ నుండి అరకు వెళ్ళు రహదారి మధ్యలో ఉన్న ఎస్.కోట సాయి బాబా వారి మంది రం వెనక ఉన్న మురుగు నీటి కోనేరు పూర్తిగా నిండిపోయి నీరు రోడ్లపై నుండి వహిస్తుంది. ఈ సమస్య ఎన్నో సంవత్సరాల నుండి ఉన్నప్పటికీ సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి కాలువలు పూడికలు తీయడం, కల్వర్టు నిర్మించడం వంటి ప్రజాశ్రేయస్సుకరమైన పనులు చేయవలసిందిగా స్థానికుల కోరుతున్నారు.

తుఫాన్ వర్షాలకు కూలిన స్లాబ్ ఇల్లు

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ గ్రామంలో ఎస్సీ కాలనీ కి చెందిన రాళ్లపూడి సంతోష్ కుమారి సన్నాఫ్ సంతోష్‌కుమార్ ఆదివారం ఉదయం గంటలకు తుఫాన్ వర్షాలు వలన హఠాత్తుగా స్లాబు ఇల్లు కూలిపోయినది ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది ఆస్తి నష్టం తప్ప ప్రాణం నష్టం ఏమీ జరగలేదు.

కాజ్‌వేలు, కల్వర్టులు వంతెనల వద్ద అప్రమత్తంగా వుండాలి

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- వాటిపై నుంచి నీటిప్రవాహం వుంటే రాకపోకలు పూర్తిగా నిలిపివేయాలి
- మడ్డువలస ప్రాజెక్టు ద్వారా నీటివిడుదలను పెంచాలి -స్కూళ్లు, విద్యాసంస్థలు, అంగన్‌వాడీలకు నేడు సెలవు

విశాలాంధ్ర-విజయనగరం : భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా లోని పలు గ్రామీణ ప్రాంతాల్లో కాజ్‌వేలు, వంతెనలు, కల్వర్టులు, రోడ్లపై నుంచి నీటి ప్రవాహం జరిగే అవకాశం వుందని అటువంటి పరిస్థితుల్లో ప్రజలు వాటిపై రాకపోకలు చేయకుండా నియంత్రించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. వాటిని దాటే ప్రయత్నం చేసే అవకాశం వుంటుందని ఆయా ప్రదేశాల్లో రెవిన్యూ సిబ్బందితో కాపలా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదివారం గుర్ల మండలం ఆనందపురంలో కాజ్ వే వద్ద చంపావతి నది ప్రవాహాన్ని పరిశీలించారు. ప్రవాహం అధికంగా వున్నందున ప్రమాదాలేవీ జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. గుర్ల తహశీల్దార్, చీపురుపల్లి ఆర్.డి.ఓ.లతో మాట్లాడారు. ఆంధ్ర రిజర్వాయరు నుంచి ప్రస్తుతం నీటి విడుదల లేనందున చంపావతి పరివాహక ప్రాంతాలకు ముప్పు లేదని అయితే కాజ్ వే వద్ద ఇరువైపులా ప్రజలు అంచుల వరకు వెళ్లకుండా హెచ్చరికగా ఎర్రటి రిబ్బను కట్టి వుంచాలన్నారు. యువకులు ప్రవాహం సమీపం వరకు వెళ్లి సెల్ఫీల కోసం ప్రయత్నించకుండా నిరోధించాలని చెప్పారు. చంపావతి ఒడ్డుకు ఎవరూ వెళ్లకుండా గ్రామస్థులు సహకరించాలని కోరారు. మడ్డువలస ప్రాజెక్టు వద్ద పరిస్థితిపై ఆర్.డి.ఓ. బి.శాంతితో చర్చించారు. ప్రాజెక్టు నుంచి అధిక పరిమాణంలో నీటిని విడుదల చేస్తే వరద ముంపు నుంచి తప్పించవచ్చని నీటి విడుదలను పెంచాలని సూచించారు. ప్రాజెక్టు నీటిమట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ పెరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో తహశీ ల్దార్ ఆదిలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది కూడా పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ తాటిపూడి రిజర్వాయరును సందర్శించి నీటినిల్వలను పరిశీలించారు. జలవనరుల శాఖ అధికారులతో ప్రాజెక్టు ఇన్ ఫ్లోలపై చర్చించారు. నీటిని విడుదల చేసినపుడు దిగువ ప్రాంతాల్లో ప్రజానీ కాన్ని ముందుగా అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అనంతరం నగరంలోని పెద్ద చెరువు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మునిసిపల్ అధికారులతో మాట్లాడి చెరువులో వరద నీటి ప్రవాహ పరిస్థితిపై ఆరా తీశారు. వదంతులను నమ్మవద్దని చెరువుకు ఎలాంటి గండి పడలేదని యీ సందర్భంగా చెప్పారు. ధర్మ పురి ప్రాంతంలోనూ పర్యటించి అక్కడి చెరువుల్లో నీటి నిల్వలను పరిశీలించారు. వాతావరణ శాఖ జిల్లాకు భారీ నుంచి అతి భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, ఆర్.డి.ఓ.లు, తహశీల్దార్ లు, ఎంపిడిఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా మండలాలు, మునిసిపాలిటీల్లో అందుబాటులో వుండాలని ఆదేశించారు. అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా మండలాల్లో పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదించాలని సూచించారు. జిల్లాలో నాలుగు మండలాల్లోనే అధిక వర్షపాతం నమోదయ్యిందని, అందువల్ల ఆయా మండలాల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపునకు గురికాకుండా వారికి తగు అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో సోమవారం కూడా భారీవర్షాలు పడే అవకాశం వుందని వాతావరణ శాఖ సూచించినందున ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్లు, కళాశాలలు, అంగన్ వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్టు చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను కూడా రద్దు చేస్తున్నట్టు చెప్పారు.

సీఎం సహాయనిధి కి రూ.లక్షా యాబై రెండు వేలు, విరాళం అందించిన దాతలు

ఎమ్మెల్యే బేబీనాయనకు అందజేత

విశాలాంధ్ర-బొబ్బిలి: బొబ్బిలి రాజుల ఆప్తులు, పెదరాజావారి సహచరులు ఐ.వీ. రాజేశ్వరరావు(రాజా) విజయవాడ వరద బాధితుల సహాయార్థం తమవంతుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయనిధికి ఒక లక్ష రూపాయలు చెక్కును ఆదివారం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు(బేబీ నాయన)కి బొబ్బిలి కోటలో అందజేసారు.. మండలం పి వెంకమ్మ పేట గ్రామంలో యువత ఏపీ సీఎం సహాయనిధి కోసం పీ.వెంకంపేట యువత ఏభై రెండు వేల రూపాయలు ఎమ్మెల్యే బేబీనాయన చేతులమీదుగా విరాళం.. విజయవాడ వరద బాధితుల సహాయార్థం అందజేశారు. తమ గ్రామ సమస్యల ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) కి దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

రహదారి కి గండి పై చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : బొబ్బిలి నుండి పెంట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి రెండు రోజులుగా కురుస్తున్న అతిభారీ వర్షాలకు కొంతమేర కోతకు గురి అయింది పగలు అయితే ఇబ్బంది లేదు కానీ చీకటి అయిన తరువాత వందలాది విద్యార్థులు సైకిళ్లపై రాకపోకలతో ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంది కావున సంబందిత శాఖ అధికారులు స్పందించాలని ప్రజలు కోరారు.

అక్రమ ఇసుక తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లు సీజ్

ఎస్సై ఎల్ దామోదరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 9 ట్రాక్టర్లను ఇసుకలోడుతోపాటు సీజ్ చేసి నట్లు ఎస్సై ఎల్ దామోదర్‌రావు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా సంకిలి వద్దగల నాగావళి నది నుండి తొమ్మిది ట్రాక్టర్లతో అక్రమ ఇసుకను రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు ను చీపురుపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న క్రింది భాగమున తన సిబ్బందితో కలిసి నిర్వహిస్తున్న రిక్కీ లో భాగంగా పట్టుకున్నట్లు ఎస్ఐ ఎల్ దామోదర్ రావు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లతో పాటు తొట్టి లను సీజ్ చేసినట్లు ఆయన వివరించారు. సంఖ్యల వద్ద నుంచి విశాఖపట్నం ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుకను తరలిస్తున్న 9 వాహనాలను ఫీజ్ చేసి మూడు వాహనాలు ఒక్కొక్క కేసు కింద చూపించి 9 వాహనాలకు గాను మూడు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

తుఫాను కారణంగా నేటి గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం రద్దు : ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సెప్టెంబరు 9న నిర్వహించాల్సిన "పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం" ను రద్దు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. భారీ వర్షాలు కారణంగా గ్రీవెన్స్ రద్దు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. కావున, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

చినుకులతో చిరు వ్యాపారుల అవస్థలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణ కేంద్రంలో చిరు వ్యాపారస్తులు వర్షాల వల్ల అనేక ఇబ్బందులు గురవుతున్నారు పళ్ళు కూరగాయలు అమ్ముకునేవారు, అలాగే ఏ రోజు ఆ రోజునే వ్యాపారం ద్వారా నగదు సంపాదించి పొట్టకూటి కోసం బ్రతికే ప్రాణాలు ఎడతెరపు లేని వర్షాలు వల్ల దుకాణాలు తెరవలేని పరిస్థితి ఏర్పడింది అదేవిధంగా రోజువారి కూలీలు వర్షాలు కారణంగా సరైన పనులు లేక అవస్థలకు గురవుతున్నారు.

పారిశుధ్య పనులు చేయడానికి విజయవాడ వెళ్ళిన బొబ్బిలి మునిసిపల్ పారిశుధ్య కార్మికులు

విశాలాంధ్ర -బొబ్బిలి: ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్ర ప్రదేశ్ వారి టెలిఫోన్ సందేశం మేరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురైన విజయవాడ ప్రాంతంలో పారిశుధ్య పనుల నిమిత్తం బొబ్బిలి పురపాలక సంఘం కార్యాలయం నుండి ఈనెల 4 నుండి 20 మంది పారిశుధ్య సిబ్బంది మరియు ఇద్దరు సూపర్వైజర్లు బృందం పారిశుధ్య పనులలో పాల్గొనటానికి వెళ్లడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి విలేకరులకు తెలిపారు.

జిల్లాలో భారీ నుంచి అతి భారీవర్షాలకు అవకాశం

ఎక్కడా ప్రాణనష్టం జరగడానికి వీల్లేదు
సహాయక చర్యలకోసం వెనుకాడొద్దు
అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో సోమవారం కూడా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం వున్నట్టు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులంతా అత్యంత అప్రమత్తంగా వుంటూ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టానికి అవకాశం లేకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. నోడల్ అధికారులు, మండలాల్లోని తహశీల్దార్లు, ఎంపిడిఓలు తమ మండలాల్లోనే వుంటూ ఆయా గ్రామాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వర్షాల కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట లోతట్టు ప్రజలను తరలించేందుకు పునరావాస శిబిరాలు కూడా ఏర్పాటు చేసేందుకు వెనుకాడొద్దని సూచించారు. వర్షాల నేపథ్యంలో వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయని, యీ కారణంగా ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ ఆదివారం సాయంత్రం అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి సూచనలు చేశారు. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వర్షాల పరిస్థితులపై సమీక్షించారని అన్ని ప్రభుత్వ శాఖలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించినట్టు తెలిపారు. జిల్లాలో రిజర్వాయర్లలో నీటి నిల్వలు ప్రమాదకరంగా లేవని, అయితే జిల్లాలో కురిసే వర్షాల కారణంగా కొన్నిచోట్ల నదుల్లో ప్రవాహాలు వస్తున్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా వుండాలన్నారు. వర్షాల కారణంగా గ్రామాల్లో ఎక్కడా తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామీణ నీటిసరఫరా అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లోనూ వీలైనంత ఎక్కువగా వైద్య శిబిరాలను నిర్వహించి వర్షాల వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య అధికారిని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే వాటిని సరిచేసి వెంటనే సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని ఇ.పి.డి.సి.ఎల్. పర్యవేక్షక ఇంజనీర్ ను ఆదేశించారు. జిల్లాలో ముఖ్యమైన రిజర్వాయర్లలో నీటినిల్వలను కొంత మేర ఖాళీచేసి వుంచామని, భారీవర్షాలు కురిసినా ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు చేపట్టామని ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల సి.ఇ. ఎస్.సుగుణాకర్ రావు వివరించారు.

వర్షాల నష్టం అంచనాలను సిపిఓకు అందజేయండి

జిల్లాలో భారీ వర్షాల కారణంగా వివిధ శాఖలకు జరిగిన నష్టాలను అంచనా వేసి ముఖ్య ప్రణాళిక అధికారికి అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రెవిన్యూ అధికారి, సిపిఓ కలసి నష్టం అంచనాలు రూపొందించి నివేదిస్తారని చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం ఒక యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు.

తహశీల్దార్ ముందుస్తు నివారణ చర్యలతో తగ్గిన ప్రాణ, పంట నష్టం

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం పట్టణ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న వర్షాలతో రైతులకు ఎటు వంటి నష్టం జరగకుండా తహశీల్దార్ ఎం శ్రీను మండల పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసి ముంపు ప్రాంతాల్లో ప్రధానంగా వేగావతి నది పరివాహక ప్రాంతాల్లో గ్రామాలు పారాది, అలజంగి, పెంట,కారాడ లో సంబంధిత సిబ్బంది ని ఎప్పటికీ అప్పుడు సమాచారం తెలుసుకుని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దిబ్బ గుడి వలస,గోపాలరాయుడు పేట, నారసింహనిపేట,తదితర ప్రాంతాల్లో పరిశీలన చేసి చెరువులు,లను పరిశీలన చేసి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం , ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేయడంతో ఎం బూర్జువలసతోపాల చెరువు గట్టు కు గండి పడిన సంఘటన పై తహశీల్దార్ ఎం శ్రీను స్పందించి నివారణ చర్యలు చేపట్టారు. పెంటగ్రామం వద్ద రోడ్డు కు గండి పడిన సంఘటన ను పరిశీలన చేశారు. ప్రమాదాల నివారణకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ఎం శ్రీను కోరారు. తహశీల్దార్ తో పాటు మండల అభివృద్ధి అధికారి రవికుమార్ కూడా ముంపు కు గురి అయిన అరటి పంట ను పరిశీలన చేశారు.

అండర్-14 క్రికెట్ జట్టు ఎంపికలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10న అండర్-14 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించ నున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి పి సీతారామరాజు శుక్రవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని విజ్జీ క్రికెట్ మైదానంలో జరిగే ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 2010 సెప్టెంబర్ 1 తర్వాత జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. అలాగే పోటీలకు హాజరయ్యే వారు ఒరిజినల్ ఆధార్ కార్డ్, జన్మదిన ధ్రువపత్రం, మూడేళ్ల స్టడీ సర్టిఫికెట్స్, మూడేళ్ల మార్కుల జాబితా తీసుకొని రావాలన్నారు. ఎవరైనా నకిలీ ధ్రువపత్రాలు తీసుకొచ్చినట్లు తమ దృష్టికి వస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంపికలు నిర్వహించే రోజు ఉదయం 7.00 గంటలకు వైట్ డ్రెస్ సొంత కిట్టుతో హాజరు కావాలని కోరారు.

విజయవాడ వరద బాధితులకు చిన్నారుల సాయం

విశాలాంధ్ర-బొండపల్లి: మండలంలోని బోడసింగిపేట గ్రామానికి చెందిన బొడ్డు ఉమామహేశ్వరరావు టీడీపీ నాయకులు తమ వంతు సాయం నిమిత్తం వారి పిల్లలు బొడ్డు జ్ఞాన ప్రణవి, సాయి ప్రణవిలు హుండీలో దాచుకున్న వెయ్యి రూపాయలు విజయవాడ కు పంఎ తమ వంతు సాయం చేసినట్లు వారి తండ్రి బొడ్డు ఉమామహేశ్వరరావు పిల్లలు మానవతా దృక్పథంతో దాచుకున్న డబ్బులను తీసి విజయవాడ వరద బాధితులకు పంపినట్లు తెలిపారు

ప్రమాదకర చెరువుల పరిస్థితి పై అధికారులు పర్యవేక్షణ

విశాలాంధ్ర-భోగాపురం : కురుస్తున్న భారీ వర్షాలకు మండలం లో చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. చాల గ్రామాలు జలమయమయ్యాయి. భోగాపురం గున్నం చెరువు పూర్తిగా నిండి గట్లమీద నుంచి నీరు పారుతుంది. దీంతో ఈ చెరువుకు గండి కొట్టారు. రాజపులోవ రోడ్డు మీదనుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడం వల్ల ట్రాఫిక్ స్తంభించింది. విజయనగరం నుంచి విశాఖ వెళ్లే ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. జమ్మయ్యపేటకు వెళ్లే రహదారి లో నిర్మాణంలో ఉన్న విమానాశ్రయ నుంచి భారీగా వరద నీరు పొంగుకొచ్చింది. దీంతో సుమారు నాలుగైదు గ్రామాల ప్రజలు రాకపోకలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పోలిపల్లి నుంచి లింగాలవలస కు వెళ్లే రహదారిలో వరద నీరు పోటెత్తడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొల్లిపేట గ్రామంలో కొల్లి రాముడు మట్టి ఇల్లు కూలిపోయింది. విద్యుత్ లేక చాల గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నీటి పారుదల,రెవిన్యూ, పోలీస్ యంత్రాగం స్థానిక నాయకుల సహాయంతో చెరువులు ను పర్యవేక్షిస్తున్నారు. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం సోమవారం నాటికి వాయుగుండం మారి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు చేసిన నేపథ్యంలో ప్రజలు బయాందోళనలకు గురౌతున్నారు. ఆదివారం నాటికీ పరిస్థితి అదుపులో ఉన్న సోమవారం భారీ వర్షాలు పడితే పరిస్థితి ఇబ్బందికరంగా మారవచ్చు. దీని దృష్టిలో ఉంచుకొని ముందుగానే పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అధికారులతో కలసి ప్రమాదకరంగా ఉన్న చెరువులను పరిశీలించారు. అలాగే ముంపు నకు గురైన ప్రాంతాలతో పర్యటించారు అత్యవసరమైతే తప్ప ఎవరు బయటకు రావద్దని ఆమె కోరారు.

భారీ వర్షాలపట్ల రెవెన్యూ అప్రమత్తం

గోస్తనీనది ప్రాంతాలలో తహశీల్దార్ పర్యటన
లొట్లపల్లి హైస్కూల్‌లో కూలిపోయిన రెండు

లొట్లపల్లి హైస్కూల్‌లో కూలిన చెట్లు

విశాలాంధ్ర-జామి: భారీ వర్షాలకు మండలంలోని అన్ని ప్రాంతాలలో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. మండల తహశీల్దార్ ఐ. కృష్ణలత ఆదివారం మండలంలోని గోస్తనీనది పరివాహక గ్రామాలలో పర్యటించడమే కాకుండా నది ప్రవాహాన్ని పర్యవేక్షించారు. సిబ్బందితోనూ, ఇతర శాఖల అధికారులతోనూ మాట్లాడుతూ పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించారు. తాండ్రంగి, విజినిగిరి, భీమసింగి, జామి గ్రామాలలో నది ఒడ్డున ప్రజలకు, మత్స్యకారులకు హెచ్చరికలు చేసారు. మండలంలోని ఎటువంటి ప్రమాదకర పరిస్థితిలు లేవని తహశీల్దార్ తెలిపారు. రామయ్య పాలెంలో కొంతవరకు పంట భూమి నీటమునిగిందని, విశాఖ-రాయపూర్ హైవే రహదారి కింద గ్రామాలకు వెళ్ళే రహదారుల వద్ద నీరు నిల్వ వుండిపోయిందని గుర్తించడం జరిగిందన్నారు.

లొట్లపల్లి స్కూల్‌లో నేలకూలిన చెట్లు..

నదీప్రవాహాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్

మండలంలోని లొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న రెండు చెట్లు భారీ వర్షాలకు ఆదివారం తెల్లవారుజామున నేలకూలాయి. దీంతో చెట్లుకు ఆనుకుని ఉన్న పలు నిర్మాణాలు ధ్వంసమయ్యాయి. విద్యార్థులులేని సమయంలో నేలకూల దంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈవిషయాన్ని ఎంఇవో గంగరాజు వెంటనే మండల ప్రత్యేకాధికారి రాంగోపాల్‌కు తెలియజేయడంతో పాటు రెవెన్యూ, స్థానికుల, ఉపాధ్యాయుల సహాయంతో స్కూల్‌లోని పడిపోయిన చెట్లును అక్కడనుంచి తొలగించారు.

పునరావాస కేంద్రాలకు తరలింపు



విశాలాంధ్ర-గుర్ల: మండలంలో ఎస్ ఎస్ ఆర్ పేట రైల్వే స్టేషన్ చంపావతి నది సమీపంలో 20 ఇళ్లల్లో కుటుంబాలు నివాసం ఉంటున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించినట్లు తాసిల్దార్ పి.ఆదిలక్ష్మి తెలిపారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదలు వచ్చే అవకాశం ఉందన్నారు.

ముంపు ప్రాంతాలలో ముందస్తు చర్యలు చేపట్టాం

కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : పట్టణంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని , ఇబ్బంది కలిగిన వెంటనే కాల్ సెంటర్ నెంబర్ 98499 06486 కు కాల్ చేయాలనినగరపాలక సంస్థ కమిషనర్ నల్ల నయ్య ఒక ప్రకటనలో కోరారు. వర్షాలకారణంగా పట్టణంలో లోతట్టు ప్రాంతాలలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామనీ,లోతట్టు ప్రాంతాల వారికి సురక్షిత ప్రాంతాల తరలించేందుకు వివిధ కేంద్రాలను సిద్ధం చేశామనీ పేర్కొన్నారు. గాడి ఖానా ప్రాంతవాసులకు లార్డ్ కిచెనరీ ఎంపీ స్కూల్, బుచ్చన్న కోనేరు వాసులకు నూతి వారి ఎంపీ స్కూల్, రాజీవ్ నగర్ ప్రాంత వాసులకు ఎం జె బి యు పి స్కూల్ లంక వీధి, తోటపాలెం వాసులకు ఎంపియుపి స్కూల్ తోటపాలెం, అరకాల గెడ్డ వీధి వాసులకు ఎస్ఆర్వైఎంపి స్కూల్, దాసన్నపేట వాసులకు ఆనంద గజపతి ఆడిటోరియం, మంగళ వీధి వాసులకు ఎంఆర్ కాలేజ్ ప్రాంతాలను సురక్షిత కేంద్రా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

జగనన్న కాలనీ రహదారిలో వర్షం పడితే నరకమే...

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్ కోట మండల కేంద్రంలో ఉన్నటువంటి జగనన్న కాలనీ నుండి బయటకు రావడానికి చిన్న చినుకుపడినా సరే వాహనదారులు, బాటసారులు చిత్రహింసలకు గురవుతున్నారు. అధిక వర్షాలు కారణంగా కాలనీలో సరైన రోడ్లు లేకపోవడంతో కాలనీ నుండి బయటకు నిత్యవసరాలు కొనుగోలు చేయ దానికి గాని పనులపై బయటికి వెళ్లడానికి గాని కాలనీవాసులు బహు కష్టాలను అనుభవిస్తున్నారు మరియు కాలనీ మొత్తానికి మంచినీటి సదుపాయం కోసము ఉన్నటువంటి నాలుగు బోర్లను మాత్రమే ఉన్నాయి ఇవి సరైన స్థితిలో పనిచేయకుండా మంచినీరు కూడా దొరకని పరిస్థితి నెలకొన్నది కాబట్టి అధికారులు స్పందించి వెంటనే జగనన్న కాలనీకి త్రాగునీరు రోడ్లు సదుపాయాలు కల్పించాలని అక్కడ నివాసం ఉంటున్నటువంటి 600 పైబడి కుటుంబాలు కోరుకుంటున్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం: జీవితంపై విరక్తి చెంది ఒక వ్యక్తి గడ్డి మందు సేవించి మృతి చెందాడని స్థానిక ఎస్సై వెలమల ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... తార పురం గ్రామానికి చెందిన రేగు తువుడు(59) మద్యానికి బానిసయ్యాడు. .ఆ అలవాటు ప్రకారం యధావిధి గా శనివారం రాత్రి కూడా మద్యం తాగి ఇంటికి ఇచ్చాడు. అతను భార్య లక్ష్మి మద్యం ఎందుకు తాగావని భర్తను ప్రశ్నించగా క్షణకావేశంలో స్వల్ప ఘర్షణ పడి ఇంట్లో ఉన్న గడ్డి మందును అతని ఇంటిపై మేడమీద కు వెళ్లి తాగాడు. ఎందుకు వాంతులు అయ్యాయని భార్య ప్రశ్నించడంతో గడ్డి మందు తాగాను అని సమాధానం చెప్పడంతో. వెంటనే కుమారుడు మహేష్ ఆటో లొ బాడంగి ప్రభుత్వాసుపత్రికి తీసుకుని వెళ్లారు. అక్కడ డాక్టర్లు తవుడుకు ప్రాథమిక చికిత్స జరిపి మరింత మెరుగైన వైద్యం కొరకు విజయనగరం మహారాజా జనరల్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 7గం ప్రాంతంలో మృతి చెందాడని అన్నారు. మృతుడి కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. అలాగే సెవ పంచ నామ జరిపి మృత దేహాన్ని బంధువులకు అప్పగించా మని అన్నారు.

భారీ వర్షాలకు చంపావతి పరవళ్లు



విశాలాంధ్ర -నెల్లిమర్ల: నెల్లిమర్ల మండల వ్యాప్తంగా శనివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు చంపావతి నది పరవళ్లు తొక్కుతుంది. పొలాల్లో నీరు నదిలోకి చేరడంతో నీటి ప్రవాహం పెరిగింది. నెల రోజులుగా సరైనా వర్షాలు లేక వరి ఊభాలు ఎండి పోయాయి. ఈ వర్షంతో వాటికి ప్రాణం వచ్చింది. కుండపోత వర్షాలకు మండలంలో చెరువులు నిండు కుండలా మారాయి. అయితే ఈ వర్షాలు సోమవారం కూడా కొనసాగుతాయని అధికారులు హెచ్చరించడంతో అందరూ ఆందోళన చెందుతున్నారు.

ఎడతెరపి లేకుండా కురిసిన వర్షం పలు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-రాజాం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నియోజకవర్గంలో ఆదివారం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో డ్రైన్లు పొంగి వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. పలు కాలనీలలో పాటు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పాలకొండ రోడ్డు మీదగా ప్రయాణించే వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి చిరు వ్యాపారులు వ్యాపారాలు లేక అవస్థల పాలయ్యారు. రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విశాలాంధ్ర - విజయనగరం

పేజీ : 2

సోమవారం 9, సెప్టెంబర్ 2024

వాయుగుండం ప్రభావానికి కూలిన నాగంపేట పాఠశాల ప్రహరీ గోడ

విశాలాంధ్ర-చీపురుపల్లి : వాయుగుండం ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా మండలంలోని రావివలస పంచాయతీ నాగంపేట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూలిపోయింది. నిన్నటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు మండలంలోని మురుగాం గ్రామంలో గల పెద్ద చెరువులో భారీగా నీరు చేరడంతో చెరువు పొంగి పొర్లుతున్నది. దీంతో చెరువుకు గడ్డి వచ్చే అవకాశం ఉందని ఇద్దవాని గ్రామస్తులు రైతులు ఆందోళన చెందుతున్నారు.. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతోను ఈరోజు ఆదివారం కావడం వలన పాఠశాలు తెరవకపోవడంతో ప్రహరీ గోడ కూలడం వలన ఎటువంటి ప్రమాదం జరగలేదు అని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాసిల్దార్ ఎం.రాజారావు, వీఆర్వో రాంబాబు సిబ్బంది నాగంపేట పాఠశాలను సందర్శించి భారీవర్షాలకు కూలిన ప్రహరీ గోడను పరిశీలించారు.

చీపురుపల్లిలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు

చెస్ క్యారమ్స్ టెనికాయిట్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గ యూటీఎఫ్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆదివారం చీపురుపల్లి పట్టణంలో గల బాయ్స్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా స్వర్ణోత్సవ చెస్ పోటీలను యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు రాష్ట్ర నాయకులు డి.రాములు ప్రారంభించారు, ఇంటర్నేషనల్ టెన్నికాయిట్ విన్నర్ రెడ్డి మౌనిక తదితర యూటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే చెస్ పోటీలు నిర్వహించారు. అనంతరం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఇండోర్ స్టేడియం నందు ప్రారంభించారు.. చెస్ పోటీలలో చీపురుపల్లి మండలం విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మీసాలు అప్పల నాయుడు శ్రీనివాస్ ఏం బలరాం భూపతి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే అభివృద్ధి...

ప్రతి బాలిక విద్యావంతు రాలు కావాలి

రోటరీ డిస్ట్రిక్ట్ చైర్ జె సి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి: చదువు తోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని ప్రతి బాలిక తప్పనిసరిగా విద్యావంతు రాలు కావాలని రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ జెసి రాజు విద్యార్థినులకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాలి నేపథ్యంలో ఆదివారం స్థానిక కళాశాల బాలికల వసతి గృహంలో అక్షరాస్యత-విద్య-ప్రాముఖ్యత పై కారుణ్యసంస్థ మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ విద్య మాత్రమే వ్యక్తిని ఉన్నతమైన స్థితిలో ఉంచుతున్నదన్నారు.విద్యతో పాటు జీవిత విలువలు కలిగి ఉండాలన్నారు. అన్ని సామాజిక సమస్యల పరిష్కార ప్రతిబంధకాల విద్యావంతులైనప్పుడే లభిస్తున్నదని అన్నారు. ప్రతిబాలిక తప్పని సరిగా చదువుకోవాలన్నారు బాలిక లేక మహిళలు విద్యావంతులైనప్పుడే కుటుంబ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని అన్నారు. రోటరీ ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీ హరి మాట్లాడుతూ పట్టుదలతో, అవగాహనతో విద్యాభ్యాసం చాలని అన్నారు. కార్యనిర్వాహక కార్యదర్శి కె రాజు కృష్ణ మాట్లాడుతూ విద్యార్థినివాదు వింత పదవినే పొందని ఉండని ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా బాలికలు చదువుకు ప్రాముఖ్యత నివ్వాలని అన్నారు.అనంతరం విద్యార్థులు చదువు ప్రాముఖ్యత పై మాట్లాడారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేశారు.అనంతరం చదువుకు అధిక ప్రాధాన్యత నిస్తామని...బాల్య వివాహాలకు దూరంగా ఉంటామని...జె సి రాజు విద్యార్థినుచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది ,విద్యార్థినులు పాల్గొన్నారు.

రామకృష్ణా నగర్ లో ఇల్లు కూలి నడుం విరిగిన లింగమూర్తికి ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గత మూడురోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలకు విజయనగరం రామకృష్ణా నగర్ లో దెబ్బతిన్న ఇల్లు తెల్లవారుజామున నిద్రిస్తున్న కుటుంబ సభ్యులపై కూలిపోయింది అందులో కుటుంబ పెద్ద బలగా లింగ మూర్తి నడుముపై రాతి పడి నందున ఆయన నడుము విరిగింది. అలాగే అతని దెబ్బ తగిలింది . వెంటనే స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించడం జరిగిందన్నారు. అనంతరం కేజీహెచ్ కు తరలించడం జరిగిందని ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ఆందోళనగా ఉందని. ప్రభుత్వం తక్షణమే ఆయనకు మెరుగైన వైద్య సదుపాయం అందించడంతోపాటు కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. కుటుంబం గడవడానికి ఇబ్బంది కావున ఆర్థికంగా సహకరించాలని సీపీఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు, కాలని కార్యదర్శి శాంత మూర్తి కోరారు.

వర్షాలపై అప్రమత్తంగా ఉన్నాం... వదంతులు నమ్మవద్దు

- కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- తాటిపూడి రిజర్వాయర్ పరిశీలన

విశాలాంధ్ర-గంట్యాడ : జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు . వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదివారం పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ముందుగా తాటిపూడి రిజర్వాయర్ ను కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్ గరిష్ట సామర్థ్యం 297 అడుగులు కాగా ఇప్పటికే 295 అడుగులకు నీరు చేరింది. దీంతో అధికారుల అప్రమత్తంగా ఉండి నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు . ఇన్ఫ్లో పెరిగి మరొక అర అడుగు నీటిమట్టం పెరిగితే గేట్లు ఎత్తివేస్తామని నీటి పారుదల శాఖ అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు ఇప్పటికే రిజర్వాయర్ దిగువ ప్రాంతాలైన ఎస్ కోట, జామి, గంట్యాడ మండల తాసిల్దార్ లకు సమాచారం అందించామని వారు వివరించారు ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో తాటిపూడి ఈ ఈ సీతారామ నాయుడు జెఇ తమ్మి నాయుడు గంట్యాడ తాసిల్దార్ నీలకంటేశ్వర్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వరద నీటిలో పశువుల ఆసుపత్రి

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని పశువుల ఆసుపత్రి భారీ వర్షాల కారణంగా కురిసిన వర్షాలకు నీటితో నిండిపో యింది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతంగా ఉన్న ఆసుపత్రిలోని కార్యాలయంలోకి సైతం నీరు వెళ్లిపోయింది. దీంతో ఆదివారం కార్యాలయాన్ని పర్యవేక్షించిన సిబ్బంది వెంటనే రికార్డులను, మందులను భద్రపరిచారు. తమ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడం కాకుండా, నది ఒడ్డున లోతట్టు ప్రాంతంలో ఉందని, ఈవిషయాన్ని ఉన్నతాధికారులకు సైతం విన్నవించడం జరిగిందని పశు వైద్యాధికారి ఎ. అప్పలనాయుడు తెలిపారు.

తుఫాన్ ప్రభావానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలి

గండి పడ్డ చెరువును సందర్శించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణ కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాజీ చెరువు గండి పడడం జరిగింది. విషయం తెలుసుకున్న శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మండల ఎమ్మార్వో, పంచాయతీ అధికారులతో మరియు స్థానిక తెలుగుదేశం నాయకులతో కలిసి చెరువు దగ్గరికి చేరుకొని తుఫాను ప్రభావానికి అధికారులకు అప్రమత్తంగా ఉండాలని , అలాగే ఈ చెరువుకు తక్షణమే గండి పూడ్చాలని అధికారులను ఆదేశించడం జరిగింది. తెలుగుదేశం నాయకులందరు సహాయక చర్యల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జి కాపుగంటి నాయు, బీటీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్, నియోజకవర్గ బీటీపీ అధ్యక్షులు అనకాపల్లి చెల్లయ్య, తెలుగుయువత అధ్యక్షులు వాకాడ బాలు,మండల బీటీపీ అధ్యక్షులు గనివాడ బంగారు నాయుడు, వార్డ్ మెంబర్ పెదగాడ రాజు, బ్రాహ్మాజీ, హైటెక్ సురేష్, ఖీశెట్టి మోహన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

జెడ్పిటిసి వలిరెడ్డి శిరీష

విశాలాంధ్ర- చీపురుపల్లి : గత రెండు రోజులుగా నెలకొన్న ఆరంజ్ తుఫా ను ప్రభావా నికి ఆ అధికారులు అప్రమత్తం గా ఉండాలని చీపురు పల్లి జడ్పిటిసి వలిరెడ్డి శిరీష అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాల యం నందు ఆమె విలేకరులతో మాట్లాడారు. జడ్పీటీసీ ఆఫీస్ లో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ చీపురుపల్లి మండలంలో రెండురోజులుగా మద్దువలస జలాశయంలో భారీగా నీటి మట్టం పెరిగి రెండురోజులుగా కురుస్తున్న పడుతున్న వర్షాలకు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు ప్రజలకు అధికారులను కోరారు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గణేష్ మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు,ఎక్కువగా వర్షాలు పడడం వలన విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తాయని(కరెంటు షాక్)కరెంటు తీగలకు దూరంగా ఉండాలని కోరారు, అధికారులకు ప్రభుత్వస్కూల్ కానీ ప్రభుత్వ ఆఫీస్ లు కానీ రేపటి నుంచి స్కూల్ తెరుస్తారు కావున ప్రభుత్వస్కూల్ కానీ పాతవి ఉంటే వాటి గోడలు నాని పోయి పడిపోయే ప్రమాదం వుంది అటువంటి వాటిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, ప్రజలని కూడా అప్రమత్తం చెయ్యాలని పాత ఇళ్ళు కానీ పాడుయినగోడలు కానీ వర్షాలకు నాని పోయి పడిపోయే ప్రమాదం వుంది కనుక అటువంటి వారు తగు జాగ్రత్త లు తీసుకోవాలని కోరారు, డాక్టర్స్, మెడికల్ సిబ్బంది ఈ వర్షాకాలంలో వస్తున్న జ్వరాలకు, జలుబు, దగ్గు వంటి వాటికి మందులు అందుబాటులో ఉంచి ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని తెలియజేశారు, ఎవరికి అయినా మెడికల్ ఎమర్జెన్సీ కానీ ఇంకా ఎటువంటి సహాయసహకారాలు కావలిసిన మా వైస్సార్ పార్టీ నాయకులు అందరం అందుబాటులో ఉంటామని ప్రజలు అందరూ ఈవర్షాలకి జాగ్రత్త గా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.

మంగళ గెడ్డను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలంలో నందిగాం, గంగన్నపాడు, అమిటి తదితర ప్రాంతాల్లో తెర్లాం తహసీల్దార్ హేమంత్ కుమార్, ఎమ్ఓడి ఎన్.రామకృష్ణ అధికా రుల బృందం ముంపు సమస్యలు ఉన్న ప్రాంతాలను ఆదివారం నుంచి పర్యటించింది. మంగళ గెడ్డపై ఆధారం ఉండడంతో నందిగామ గ్రామం లక్ష్మున్నాయుడు చెరువు నుంచి చౌదరి చెరువు కి వెళ్లే బల్లి కల్వర్టు వద్ద పూడిక వలన నీరు గ్రామం లోకి వస్తున్నందున, ఏఈఈ, ఇరిగేషన్ వారి సూచన మేరకు, స్థానికుల సాయంతో పూడిక తీయించడం అయినది. ప్రస్తుతం నీటి ప్రవాహం సాధారణం గా ఉన్నది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమంత్ కుమార్, ఎమ్ఓడి, ఏఈఈ, ఇరిగేషన్ సిబ్బంది హాజరు అయ్యి ఏ ప్రాంతాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నాయో అని ప్రజలను, రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా నష్టం రైతులకు కాని ప్రజలకు కానీ వాటిల్లునట్లు అయితే నివేదిక తయారు చేసి జిల్లా స్థాయి అధికారులకు పంపిస్తామని మండల స్థాయి అధికారులే తెలిపారు.

డెంకాడలో మురుగునీటి కాలువ ప్రాధాన్యత పై గ్రామసభల్లో వివరిస్తాం...

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ గ్రామంలోని భారీ వర్షాలు నేపథ్యంలో జనసేన పార్టీ నాయకులు రొంగలి వెంకట్రావు, బోనుల రమణ సత్తిబాబు బిజెపి పార్టీ డెంకాడ మండల అధ్యక్షుడు కోరాడ రామకృష్ణ, డెంకాడ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్శన సమయంలో డెంకాడ గ్రామంలో మురుగునీటి కాలువ ప్రాధాన్యత ఎంతో ముఖ్యమైనదిగా గుర్తించాం. ప్రజలు కూడా కొన్ని సమస్యలను తమకు తెలియజేశారు వాటిలో కొన్నింటిని మేము ముందుకు కొన్ని ఫోటోలు ద్వారా తెలియజేయడం ఈ సమస్యలను గుర్తించిన జయేష్ ఈ సమస్యలను రాబోయే రోజుల్లో గ్రామ సభల ద్వారా, అధికారుల ద్వారా ప్రజాప్రతినిధుల ద్వారా పరిష్కరించడానికి మా కూటమి నాయకులు ప్రయత్నిస్తారని తెలియజేశారు.

చెరువును పరిశీలించిన డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు

విశాలాంధ్ర-డెంకాడ: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు డెంకాడ మండలం మోదవలస గ్రామం జాబు వాని చెరువును పరిశీలించిన డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు, సిబ్బంది చెరువులు సందర్శించి గ్రామ ప్రజలతో మాట్లాడారు అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలకు సూచించారు.

విఘ్నేశ్వరుని పూజలు నిర్వహించిన కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం లావేరు రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ఆదివారం సాయంత్రం సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళావెంకటరావు మాట్లాడుతూ వాయుగుండం ప్రభావం జిల్లా వాసులపై పడకుండదని చీపురుపల్లి నియోజకవర్గం తో పాటు విజయనగరం జిల్లా ప్రజలందరికీ మేలు జరిగేలా చూడాలని విఘ్నేశ్వరుని కోరుకున్నట్లు తెలిపారు. వాయుగుండం ప్రభావం ప్రజలపై పడకుండా వ్యవసాయ రంగంపై చూపకుండా రైతులందరికీ మేలు జరగాలని ఆయన ఆకాంక్షించారు.. వాయుగుండం ప్రభావం మరికొద్ది రోజులు ఉండడం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.. వాయుగుండం వలన ప్రజలకు గాని రైతులకు గాని వ్యాపారస్తులకు గాని ఏ విధమైనటువంటి నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రౌతు కామ నాయుడు దన్నాన రామచంద్రుడు గవిడి నాగరాజు రౌతు రమేష్ నాయుడు విసినిగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మద్దువలస డ్యాం నుండి వరద నీరు బయటకు విడుదల



విశాలాంధ్ర-వంగర: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వాయుగుండంగా మారటంతో విజయనగరం, మన్యం పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలకు మద్దువలస డ్యాంలోకి 12 వేల క్యూసెక్కుల వరద నీరు చేరుతుందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారి తెలిపారు. గత రెండు రోజులుగా భారీవర్షాలు కురుస్తుండటంతో మద్దువలస జలాశయంలో భారీగా నీటి మట్టం పెరిగింది. దీంతో ప్రాజెక్టులో ప్రధాన రెగ్యులేటర్ లోని 8 గేట్లు ఎత్తివేసారు. ఈ గేట్లు ద్వారా 16610 క్యూ సెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ నీటిని సువర్ణ ముఖీనదిలోకి ఈ ఎనిమిదిగేట్ల తో విడుదలచేశారు. తుఫాన్ ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో మరింత నీరు ప్రాజెక్టులో చేరే ప్రమాదం ఉటుందన్న సమాచారం వల్ల మద్దువలస ప్రాజెక్టు రెగ్యులేటర్ వద్ద నే మద్దువలస రెగ్యులేటర్ కు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులున్నారు. రెగ్యులేటర్ లో గేట్లు ద్వారా విడిచి పెట్టిన నీరు సువర్ణ ముఖీ,వేఘావతి రెండు నదుల నుండి వరద నీరే. రెండు నదులు ద్వారా ప్రాజెక్టులోకి సుమారుగా 12 వేల క్యూ సెక్కులు నీరు చేరుతుంది.ఇంత పెద్ద ఎత్తున డ్యాంలో కి నీరు చేరటంతో, చేరినినీటిని, ప్రాజెక్టులో నిల్వ ఉండవలసిన నీటి కంటే అధికంగా ఉండటంతో 17 వేల క్యూ సెక్కుల నీటిని ప్రాజెక్టులో నుండి బయటకి విడుదల చేస్తున్నారు.డ్యాంలో 65 మీటర్ల ఎఫ్ ఆర్ ఎల్ నీరు ఉండవలసి ఉండగా,మద్దువలస అధికారులు ప్రాజెక్టులో 64.20 మీటర్ల లోతు నీరు నిల్వ ఉంచుతున్నారు. అదేవిధంగా తోటపల్లిబ్యారేజ్ లోకి 2160క్యూ సెక్కుల నీరు మీద నుండి చేరుతుండగా, బ్యారేజ్ నుండి బయటకు 1851 క్యూ సె క్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ప్రాజెక్టులో ఎఫ్ ఆర్ ఎల్ లెవెల్ 105 మీటర్లు కాగా, కెపాసిటీ 2.534 టీఎంసీ లుగా వివ రించారు. ఆదివారం 2 గంటలకు రిజర్వాయరుకు రిజర్వాయర్ లెవెల్ 103.80 మీటర్లుకాగా, ప్రస్తుత కెపాసిటీ 1.785 గా అసిస్టెంట్ ఇంజనీరు తెలిపారు. ఎ డమ ప్రధాన కాల్వనుంచి 250 క్యూసెక్కుల నీరు పంటపొలాలకు సరఫరా అవుతుందగా,పాత కుడిప్రధాన కాల్వనుంచిసాగు పొలాలకు 60 క్యూ సెక్కుల నీరు సరఫరా అవుతుంది. రాష్ట్రంలో మరో కొంతకాలం మరింత భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు. ప్రస్తుతంఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజల గుండెల్లో రైతుల్ని పరిగెడుతున్నాయి.మరో మూడు రోజుల పాటు వాయుగుండం కొనసాగే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖపేర్కొనడం, విజయనగరం, మన్యం, శ్రీకాకుళం తదితర జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచనలున్నాయి. పలు జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గ్రామ,పట్టణ వాసులు ఏ క్షణమైనా ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. బయటకు వెళ్ళవద్దని సూచిస్తున్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

సిబిఐ ఎస్పీ మురళి రంభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని సిబిఐఎస్పీ మురళి రంభ అన్నారు ఆదివారం స్థానిక అయ్యన్నపేట వద్ద ఉన్న మదర్ తెరిసా సేవా సంఘం%ఐ బ్లడ్ డోనర్స్ క్లబ్ 7వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలో అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ లో పట్టణంలో ఉన్న గవర్నమెంట్ %ఐ ప్రైవేట్ స్కూలు లో చదివిన, 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభాపురస్కారం పోతూ నగ్న కార్యక్రమం మదర్ తెరిసా సేవా సంఘ అధ్యక్షులు శాఖ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం సి.బి.ఐ ఎస్పీ మురళి రంభ మాట్లాడుతూ విద్యార్థులు వారియొక్క గోల్ సెట్ అవ్వాలని, సెల్ఫ్ డిస్కిపిన్ అనేది చాలా అవసరం మన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ప్రస్తుతం జనరేషన్ విద్యార్థులు మొబైల్ కి, కంప్యూటర్లకి అంకితమై, నిజ్జిత్తక బదులు అనవసరమైన విషయాలు చూడటం వల్ల యువత పక్కదారి పడుతున్నారని, విద్యార్థులు ప్రతిరోజు పేపర్ చదవడం %ఐ న్యూస్ వినడం వంటివి చేస్తే, సొసైటీ గురించి సమాచారం తెలుసుకుంటూ, సమాజం గురించి ఆలోచించగలిగే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సి.ఐ ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులకు ఇంటర్మీడియట్ టర్నింగ్ పాయింట్ కనుక, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని క్రమశిక్షణతో ఉండాలని, పెద్దవారి పట్ల గౌరవం చూపుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా సేవా సంఘం ఎస్పీ %ఐ సీఐ కి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యావేత్త %ఐ రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ ఎ.ఎస్ ప్రకాశ రావు, సంఘం గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం ,సంఘ సభ్యులు (శ్రావణి, తనీష్, కీర్తన, సుజాత, శివదీప్, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నవతరోత్సవ్ ప్రారంభం

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యం లో నవతరోత్సవ్ 2024 అంగరంగ వైభవం గా ప్రారంభం అయ్యింది ముఖ్య అతిథి గా రోటరీ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రసంగిస్తూ సుమారు పదివేల మంది కి పైగా విద్యార్థుల పాల్గొనే విధం గా కార్యక్రమాలు రూపొందించటం సామాన్యమైన విషయం కాదన్నారు. ఏడు లక్షల రూపాయల వ్యయం తో చాలా కార్యక్రమాలు రూపొందించిన చైర్మన్ జయ కృష్ణ, డైరెక్టర్ మంచికొండ అశోక్, కో చైర్మన్ గోవరపు ఉదయ్ లను అభినందించారు. అనంతరం డాన్స్ పోటీలు ప్రారంభం అయ్యాయి 15 టీంలు ఈ పోటీలలో పాల్గొన్నాయని క్లబ్ అధ్యక్షులు అరిశెట్టి నాగేశ్వర రావు కార్యదర్శి శంకర్ రెడ్డి లు తెలిపారు కార్యక్రమం అద్భుతంగా ఉత్సాహభరితంగా జరగటం తో కార్యక్రమాన్ని తిలకించటానికి అందరూ ఆసక్తి కనపరిచారు. ఈ కార్యక్రమం లో టి ఎల్ ఎన్ మూర్తి, మొటమర్రి శ్రీనివాస్, గ్రంధి గుప్త నరసింహ మూర్తిపుత్తు , అరిశెట్టి శ్రీనివాస్ సభ్యులు పాల్గొన్నారు.

తూఫాన్ ప్రభావంతో వానలే వానలు

లోతట్టు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బంగాళా ఖాతంలో తుపాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా కుండ పోత వానలు కురుస్తున్నాయి.శనివారం రాత్రి నుంచి ప్రారంభమైన వాన ఆకాశం చిల్లు పడిందా అన్నట్లు ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. శనివారం రాత్రి. ప్రారంభమైన వర్షం ఆదివారం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తూనే ఉంది. ఆదివారం సుమారు 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ముఖ్యంగా పెద్ద చెరువు దిగువ ప్రాంతాలలోవున్న వినాయక నగర్, నటరాజ్ కాలనీ, నాయుడు కాలనీ, పద్మావతి నగర్, వసంత్ విహార్, తదితర ప్రాంతాలతోపాటు మరికొన్ని లోత ట్టు ప్రాంతా లన్నీ జలమ యం కావ డంతో అపార్ట్మెంట్లో సైతం ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలంతా తీవ్ర అవస్థలకు గురయ్యారు. వీరంతా కనీసం బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది.సోమవారం కూడా వర్షాభావం ఉండే అవకాశాలు ఉన్న నేపథ్యంలో పట్టణంలో ఉన్న పాఠశాలలు, కళాశాలలతో పాటు విద్యాసంస్థలన్నిటికి కూడా సెలవు ప్రకటించారు. ఆదివారం కురిసిన వర్షానికి జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ పట్టణంలో ఉన్న పలు లోతట్టు ప్రాంతాలలో పర్యటన చేపట్టారు.ఎక్కడ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండ గా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా కేంద్రంలో రామకృష్ణ నగర్ లో ఇళ్లు కూలి ఒకరికి తీవ్ర గాయాలు కాగా మెరు గైన చికిత్స కోసం విశాఖ కేజీ హెచ్ కి తరలించారు.